టీడీపీ గెలుపునకు మహిళలే కీలకం

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీష

విశాలాంధ్ర-పలాస : టిడిపికు మహిళా శక్తి అధికమని, టిడిపి గెలుపుకు మహిళలే కీలకపాత్ర అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని రెంటికోట గ్రామంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి టిడిపి ప్రవేశ పెట్టనున్న సంక్షేమ పథకాలను మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 వచ్చే ఏర్పాటు చేస్తుందని, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఉచిత బస్ ప్రయాణం, తల్లికి వందనం పేరుతో ప్రతి చదువుకున్న పిల్లలకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్,సీనియర్ నాయకులు హెూరియ మోహనరావు, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, పాలాకి పాపారావు, సూర్య కృష్ణంరాజు, మహిళా నాయకులు హెూరియా భాగ్యవతి, హెూరియ గీత, దొర లత, హెూరియ పుర్ణవతి, పరిగా నీలవతి, పొదనో చంద్రమ్మ, గాయత్రి మండియ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల వద్ద ధర్నా... టీడీపీ నేతల ముందస్తు గృహ నిర్బంధం

విశాలాంధ్ర-కొత్తూరు : అక్రమంగా ప్రభుత్వ సహకారంతో తరలిపోతున్న ఇసుక ర్యాంపు లవద్ద ధర్నా చెయ్యాలన్న పిలుపుతో పాతపట్నం నియోజిక వర్గం టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అధ్వర్యంలో మంగళవారం జరగవలసిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మాతల తన ఇంటినుండి బయలుదేరడానికి సన్నద్ధమవుతున్న మాజీ ఎమ్మెల్యే కలమటను పోలీసులు గృహ నిర్భంధం చేశారు.అయితే అప్పటికే చేరుకున్న టీడీపీ శ్రేణులు పోలీస్‌లతో వాగ్వివాదానికి దిగారు..ఎమ్మెల్యే కలమట ఇంటి బయట ప్రధాన గేట్ ను పోలీసులు మూసివేశారు.దీంతో ఒక్కసారిగా టీడీపీ శ్రేణులు గేటును తీసివేసి ఎమ్మెల్యే కలమటతో సహా బయటకు వచ్చారు. పక్కనే ఉన్న నివగాం. హద్దుబంగి ప్రధాన రహదారిపై బైటాయించి నినాదలు చేసి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరిని ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలం వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

- దాడులను ఖండించిన బార్ అసోసియేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసులను ఖండిస్తూ ఆముదాలవలస అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయ లక్ష్మి భాయ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేసి మంగళవారం విధులు బహిష్కరించారు. బెజవాడ బార్ అసోసి యేషన్ మెంబర్ తగరం కిరణ్ బాబు పై వీరవల్లి పోలీస్ అధికారులు ఒక తప్పుడు కేసు సృష్టించి హింసలకు గురిచేసి, అట్ర సిటీ కేసు లో భాద్యున్ని చేసి తప్పుడు కేసు లు పెట్టినందుకు గాను మరియు అదే బార్ అసో సియేషన్ మెంబర్ ఆవుల ప్రవీణ్ కుమార్ న్యాయవాది పై గుర్తు తెలియని దుండగులు విచక్షణ రహితంగా భౌతిక దాడి చేసి తీవ్రం గా గాయ పరచడం హేయమైన చర్య అభి వర్ణించారు. సాటి న్యాయవాదులు గా సంఘీ భావం తెలుప వలసిన సందర్భాన్ని పుర స్కరించుకొని, శ్రీకాకుళం భారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం మెజారిటీ సభ్యుల తీర్మా నాన్ని అనుసరించి మంగళవారం ఆముదా లవల బార్ అసోసియేషన్ నిరసన వ్యక్తం చేసినట్లు న్యాయవాదులు వివరించారు. నిరసనతోపాటు, ర్యాలీ నిర్వహించి బాదిత న్యాయవాదులకు సంఘీభావం తెలిపారు. కొన్ని అత్యవసర సేవలకు మినహాయింపు కల్పించారు. సీనియర్ జూనియర్ న్యాయ వాదులతో పాటు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోర్టు విధులు బహిష్క రణలో ఉన్నారు.

అమ్మవారి ఆలయంలో ఘనంగా నిత్యాన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-పాతపట్నం: ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ సన్నిధిలో అన్నదాన కార్య క్రమాన్ని భక్తుల విరాళాలతో ఘనంగా నిర్వహించారు సుమారు 250 మందికి పైగా భక్తులకు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీక రించారు. ఈ అన్న ప్రసాదానికి కనకల జగ్గులు మాస్టారు దంపతులు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ టి.వాసుదేవరావు, ఆలయ పాలక మండలి చైర్మన్ నూలు ఈశ్వరరావు, అలాగే పాలక కమిటీ సభ్యులు సవిరిగాన కృష్ణారావు, పద్ద నేతాజీ ఆలయ అర్చకులు గానుగుల సంతోష్ కుమార్, ఆలయ సిబ్బంది.ధన్యవాదాలు తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే అన్నదానానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

రైతులు ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

పీఏసీఎస్ అధ్యక్షులు జగన్నాయులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రైతులు ప్రభుత్వ పథకాలు వియోగించుకోవాలని సంతబొమ్మాళి మండలం పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు) అన్నారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయం వద్ద సబ్సిడీతో కూడిన ఎరువులు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కార్యాలయంలో నందు 20 టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. 40 టన్నుల డిఏపి, 60 టన్నుల యూరియా అవసరం ఉందని మార్క్ ఫెడ్ అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందనిన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్‌లు, పిలక రవికుమార్ రెడ్డి, మార్పు నాగభుషణరావు, సంఘ సి.ఇ.ఓ మాధురి, అగ్రికల్చర్ అస్సిస్టెంట్ సాయి, నాగరాజు, పొందల నరేంద్ర, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆధునిక తెలుగు భాషా అగ్రగణ్యుడు... 'గిడుగు'

'వర్సిటీలో' గిడుగు పీఠం ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టు నాయకులు నల్లి ధర్మారావు డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: తెలుగు వాడుక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు పేరుతో, డా.బి ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ లో భాషా, కలింగాంధ్ర చరిత్ర పీఠం ఏర్పాటు చేయాలని ఐజేయు నాయకులు నల్లి ధర్మారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం మాతృభాషా దినోత్సవం సందర్భంగా, నగరం లోని నాగావళి తీరంలో గల గిడుగు రామ్మూర్తి విగ్రహానికి ఏపీయూడబ్ల్యూజే, స్నామ్నా, అరసం, ఇస్కఫ్ తదితర సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గిడుగు రామమూర్తి జీవితం పూర్తిగా తెలుగు వాడుక భాష కోసం, సవర భాష కోసం, కళింగాంధ్ర చరిత్ర కోసం అంకితం చేశారని ధర్మారావు చెప్పారు. డాక్టర్ వైయస్ ప్రభుత్వ హయాంలో, కొత్త యూనివర్సిటీలు మంజూరైనప్పుడు, కడప యూనివర్సిటీ కి యోగి వేమన పేరు, రాజమండ్రి యూనివర్సిటీ కి ఆదికవి నన్నయ పేరు పెట్టారని గుర్తు చేశారు. ఆ రోజుల్లోనే ఎచ్చెర్ల యూనివర్సిటీకి గిడుగు పేరు పెట్టాలని జిల్లాలోని అనేక సంస్థలు సూచించినా, రాజకీయ ప్రయోజనాల కోసం పెట్టలేదని చెప్పారు. గిడుగు వారు జన్మించిన సరుబుజ్జిలి మండల ప్రజా పరిషత్ కూడా, ఆయన పేరు పెట్టాలని తీర్మానించినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ ఈశ్వరరావు మాట్లాడుతూ, గిడుగు వారి జన్మస్థలం పర్వతాల పేట అగ్రహారం అని వెలుగులోకి తెచ్చిందే ఏపీయూడబ్ల్యూజే అని చెప్పారు. కార్యక్రమంలో సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.వి మల్లేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నవచైతన్య, ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి జీవీ నాగభూషణరావు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల నాయకులు మల్లారెడ్డి కళ్యాణ చక్రవర్తి, కనకల రామారావు, సింగూరు శ్రీనివాసరావు, లీగల్ జర్నలిస్టుల సంఘం నాయకులు పొడుగు రాజు, సామాజిక కార్యకర్తలు గణేష్, అల్లు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : ఆధునిక తెలుగు భాషావేత్తల్లో అగ్రగణ్యుడు, గిడుగు వెంకట రామమూర్తి అని శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్, వెలమల భాస్కరరావు అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సంధర్భంగా మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఉన్నత పాఠశాలల్లో గిడుగు వెంకట రామమూర్తి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో గిడుగు చిత్రపటానికి స్కూల్ సిబ్బంది పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కరస్పాండెంట్, వెలమల భాస్కరరావుకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రిటైర్డ్ సివిల్ జడ్జి, సదాశివుని ప్రభాకరరావు వేషాధారణలోనూ, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విధ్యార్ధులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్, బోర రామారావు, ప్రతినిధులు, పీస లక్ష్మీ, తర్రా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే సత్యవరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, కె.వి.రాజారావుకు ఘనంగా సన్మానం చేశారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడడంతో పాటు పిల్లలకు తెలుగుభాష గొప్పతనాన్ని తెలియజేసి వారు తెలుగు భాషలో సంభాషించేలా చేయడమే వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులకు ఇచ్చే గౌరవమని వక్తలు పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు వ్యవహారిక భాష కోసం చేసిన సేవలను కొనియాడారు. స్థానిక గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవధాన పండితులు పైడి హరనాధరావు, ప్రముఖ వ్యాఖ్యాత, రచయిత వావిలవల్లి జగన్నాథంనాయుడు డాక్టర్ జామి భీమశంకరరావు మాట్లాడుతూ తెలుగు పదాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గిడుగు అన్నారు. తెలుగుభాషలో ఉన్న మాధుర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు జీవన పర్యంతం రామ్మూర్తిపంతులు పనిచేశారన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తిపంతులు విగ్రహానికి దాత మందపల్లి రామకృష్ణారావుతో కలిసి అందరూ పూలమాలలు వేశారు. గిడుగువారి గొప్పతనాన్ని పైడి హరనాధరావు మాస్టార్ పద్యరూపంలో ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, గాంధీ మందిరం నిర్వాహకులు డాక్టర్ నిక్కు అప్పన్న, నటుకుల మోహన్, బరాటం లక్ష్మణరావు, కొంక్యాన వేణుగోపాల్, వందిరి అప్పారావు, డాక్టర్ బాడాన దేవభూషణరావు, నక్క శంకరరావు, నిక్కు హరిసత్యనారాయణ, గుత్తు చిన్నారావు, జె.శ్రీనివాసరావు, జర్నలిస్టు కామేష్, ఎం.వి.రమణారావు, తర్లాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీపై తహశీల్దార్, ఎస్ఐలకు టీడీపీ నాయకులు ఫిర్యాదు

విశాలాంధ్ర-జలుమూరు : తెలుగుదేశం పార్టీ ఆదేశాలు ప్రకారం జలుమూరు మండలం పర్లాం ఇసుక రిచ్ వద్ద అనుమతులు లేకుండా ఇసుక అక్రమ దోపిడీపై చేస్తున్నారని, దీనిపై జలుమూరు మండలం తహసీల్దార్ కి, సబ్ ఇన్స్పెక్టర్ కి పిర్యాదు చేసినట్లు మాజీ శాసన సభ్యులు ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి తెలియజేశారు. ఈయన వెంట మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారణం కావాలి : కలెక్టర్ పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి దేశానికి గర్వకారణం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ జిల్లాలోని క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. హాకీ లెజెండ్ మేజర్ ధ్యానచంద్ జన్మ దినోత్సవం సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మరియు సెట్ శ్రీ ఆధ్వర్యంలో స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి కోడి రామమూర్తి స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన బాక్సింగ్, టైక్వాండో, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానచంద్ తొలిసారిగా దేశానికి ఒలింపిక్ మెడల్ ను సాధించడమే కాకుండా, మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించి దేశానికి గొప్ప గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఆయన విజయాలను వందేళ్ళు అయినప్పటికీ గుర్తు చేసుకుంటున్నామని చెప్పారు. ఆయన స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు ఎన్నో విజయాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడల్లో పతకాలు సాధిస్తే దేశానికి, రాష్ట్రానికి మంచిపేరును తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా లభిస్తాయని తెలిపారు. కావున జిల్లాలోని క్రీడాకారులందరూ క్రీడల్లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. క్రీడాకారులకు అవసరమైన మౌలికవసతులు, సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రీడల్లో విశేష కృషి చేసిన జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.సాంబమూర్తి లకు కలెక్టర్ దుస్సాలువతో సత్కరించి, జ్ఞాపికను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సెట్‌శ్రీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బివి.ప్రసాదరావు, మాట్లా డుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 2 నుండి నవంబర్ 2 వరకు నిర్వహిస్తుందన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ పోటీలు ఇందులో ఉంటాయని, గ్రామ-వార్డు సచివాలయాలు, మండల,నియోజక వర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా చీఫ్ కోచ్ డా.శ్రీధర్,నగరపాలక సంస్థ కమీషనర్ చల్లా ఓబులేశు, జిల్లా పర్యాటక అధికారి ఎన్. నారాయణరావు, నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఐరిస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-రణస్థలం: మంగళవారం జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో భాగంగా, మైటాస్ ఐ కనెక్ట్ మరియు నేషనల్ ఎడ్యుకేషనల్ అండ్ ఎన్విరాన్మెంట్ సంస్థ వారి ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి వేడుకల్లో భాగంగా న్యూ సెంట్రల్ స్కూల్, శ్రీకాకుళం లో జిల్లా వ్యాప్తంగా తలపెట్టిన పోటీ లలో 140 పైగా స్కూల్స్ నుండి విద్యార్థులు పల్గొనగా రణస్థలం నుంచి ఐరిస్ స్కూల్ చిన్నారులు జమున, భాగ్యలక్ష్మి, రుహన్, సాయి లు పాల్గొని జిల్లాలో 4వ స్థానం సాధించారు. విద్యార్థులకి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రెండు రోజుల వీరికి తోడ్పాటు అందించిన ఐరిస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వాతి పద్మజా , తెలుగు పండితులు రామకృష్ణ అలాగే స్కూల్ మిగతా ఉపాధ్యాయ బృందానికి ఐరిస్ స్కూల్ చైర్మన కె. హరికృష్ణ అభినందనలు తెలిపారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

- ఎంత ఉన్నత స్థానంలో ఉన్న మాతృ భాషను మరవకూడదు
- తెలుగు భాషా దినోత్సవం లో పిజిటి తెలుగు ఉపాధ్యాయిని లలితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్ద నున్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కాళాశాలలో తెలుగు భాషా దినోత్సవం లో భాగంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధిగా తెలుగు ఉపాధ్యాయిని 'లలితాశ్రీ 'లలితకళ 'కలంపేరుతో రచనలు చేస్తున్న లలితారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గిడుగు వెంకట రామమ్మూర్తి చిత్రపటానికి పూలమాల, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ఈ వేడుకలకు నన్ను అతిధిగా ఆహ్వానించిన కళాశాల యాజమాన్యకి ధన్యవాదాలు తెలిపి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలో చేయడంవలన విద్యార్థికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మనం ఎంత ఉన్నత స్థితిలో ఉన్న మన మూలాలను మరవకూడదన్నారు. కళాశాల డైరెక్టర్ బి. ఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె శివశంకర్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి వాడుకభాష కోసం ఎంతో కృషి చేసి వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు అయ్యాడన్నారు అలాంటి గొప్ప వ్యక్తి మన శ్రీకాకుళం జిల్లా కు చెందిన వ్యక్తిఅవడం మనఅందరి అదృష్టమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతిని తెలుగుభాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగును మరిచిపోతే అమ్మను మరిచినట్టే అన్నారు. కావున విద్యార్థులందరూ మన భవిష్యత్‌కు అవసరమయ్యే ఇతర భాషలతో పాటుగా తెలుగు భాషను కూడా మరవకూడన్నారు. కార్యక్రమం అనంతరం గత వారం రోజులుగా జరిగిన తెలుగు బాషా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం అతిధిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయశ్రీ డాక్టర్ ఎన్ని సూర్యారావు

విశాలాంధ్ర-అరసవల్లి: న్యాయవాదుల రక్షణ చట్టం పటిష్టం చేసి, బాధిత న్యాయవాదులకు రక్షణ కల్పించాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ మెంబర్ తగరం కిరణ్ బాబుపై వీరవల్లి పోలీస్ అధికారులు ఒక తప్పుడు కేసులు సృష్టించి హింసలకు గురిచేసి, అట్రాసిటీ కేసులో బాధ్యులను చేసి తప్పుడు కేసులు పెట్టినందుకుగాను, అదే బార్ అసోసియేషన్ మెంబర్ న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్ పై గుర్తు తెలియని దుండగులు విచక్షణ రహితంగా భౌతిక దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని నిరసిస్తూ శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి, భారీ ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు పాల్గొని బాధితులకు సంఘీభావం తెలిపారు. న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను పరిష్కారం చేయాలని సూర్యారావు డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, అన్నెపు భువనేశ్వర రావు, బీసీ అడ్వకేట్ సంఘం అధ్యక్షులు ఆగూరు ఉమామహేశ్వరరావు, భాస్కర రావు, హరిప్రియ, సీనియర్ న్యాయవాదులు కూన అన్నం నాయుడు, సనపల హరి, దుంపల రమణారావు, ఎన్ని రమేష్, సూర వేణుగోపాలరావు, పొన్నాడ వెంకటరమణ, కొత్తకోట అమ్మి నాయుడు, గురుగుబిల్లి నరసింహమూర్తి, జల్లు తిరుపతిరావు, సుధా బాయ్, సత్యవాణి, కొంక్యాన వేణుగోపాల్, చౌదరి లక్ష్మణరావు, బాగాది అప్పలనాయుడు పాల్గొన్నారు.

- ఘనంగా గిడుగు జయంతి... వ్యావహారిక భాషా ఉద్యమకర్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసదర్భంగా శ్రీకాకుళంలోని స్వాతంత్ర్య సమర యోధుల పార్కులో గిడుగు రామమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు ఆంధ్ర ప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమా మహేశ్వర రావు చౌదరి లక్ష్మణ రావు, సీనియర్ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, వాన కృష్ణ చంద్, సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పాలిసెట్టి మల్లి బాబు, న్యాయవాదులు కూన అన్నం నాయుడు, కె. ఢిల్లీ రావు, బీవీ రమణ గిడుగు గొప్పతనాన్ని వివరించారు.

గ్రామాభివృద్ధికి కృషి

- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి : గ్రామాభివృద్ధికి వైయస్సార్సీపి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయ కర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని దుగానపుట్టుగ పంచాయతీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుగానపుట్టుగ పంచాయితీలోని అనింగిపుట్టుగ గ్రామంలో 2 లక్షల రూపాయల15 వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మితమైన సీసీ-రోడ్ను, దుగానపుట్టుగ పంచాయితీ బైరివీధిలో 5 లక్షల జి జి ఎంపీ నిధులతో నూతనంగా నిర్మితమైన సీసీ-రోడ్ను, దూగానపుట్టుగ గ్రామ పంచాయితీ మహంకాళి పుట్టుగ గ్రామంలో 5 లక్షల రూపాయల జిల్లాపరిషత్ నిధులతో నూతనంగా సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన, 2.5లక్షల రూపాయలతో జిల్లాపరిషత్ నిధులతో నూతనంగా మంజూరు కాబడిన మంచినీటి మోటారు బోరు - ట్యాంకు ప్రారంభోత్సవం, దుగానపుట్టుగ పంచాయితీ తుపాకిపుట్టుగ గ్రామంలో 1.75లక్షల రూపాయల జిజి ఎంపీ నిధులతో నూతనంగా మంజూరు కాబడిన మంచినీటి మోటర్ బోరును ప్రారంభోత్సవం, దుగానపుట్టుగ పంచాయితీ పెద్దమునిపుట్టుగ గ్రామంలో 1.75లక్షల రూపాయ లతో జి జి ఎంపి నిధులతో నూతనంగా మంజూరు కాబడిన మంచినీటి మోటారు బోరు ప్రారంభో త్సవం, దుగానపుట్టుగ పంచాయితీ సారంగివీధి గ్రామంలో 2.50లక్షల రూపాయలతో జిల్లాపరిషత్ నిధులతో నూతనంగా మంజూరు కాబడిన మంచినీటి మోటారు బోరు-ట్యాంకును సాయిరాజ్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మండల ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, సర్పంచ్ దుగాన భద్రాచలం, బద్రి ప్రకాశ్, బద్దాయి మురళి, రవి, దుద్ది సతీష్, పి కృష్ణ, బలి డిల్లిరావు, గణపతి, దుగాన మోహన రావు, పిట్ట మోహన్ రావు, ఎస్పీ ప్రవీణ్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులు దాడిలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు పరిహారం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం తిడిమి పంచాయతీ కి చెందిన లోకొండ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు నష్టపరిహారాన్ని మంగళవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన లక్ష్మీనారాయణ ఏనుగులు దాడిలో మృతి చెందారు. అందుకుగాను లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు గతంలో రూ.2.50లక్షలు, అదేవిధంగా ప్రస్తుతం రూ.2.50లక్షలు చెక్కును ప్రభుత్వం నుంచి అటవీ శాఖ అధికారులు ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందించిన ఈ పరిహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి వి.తవిటి నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, తిడ్డిమి సర్పంచి ప్రతినిధి తూలుగు ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ కొప్పల గీత,తో పాటు ఐదు మండలాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ప్రజాపరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో మండలంలో గల వివిధ పంచాయతీల కార్యదర్శులతో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ ఇప్పుడు మన సచివాలయాల పరిధిలో నగదు రహిత లావాదేవీలు క్యూఆర్ కోడ్ సహాయంతో ఇంటివన్నులు, వాటర్ బిల్లులు తదితర పన్నులు వీటి ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఇఓపిఆర్‌డి తెంబ వాసు, వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం డోకులపాడుకు చెందిన కుంది శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద 10వేల రూపాయలను మంగళవారం ఎంపిపి ప్రతినిధి ఉప్పరవల్లి ఉదయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, మృతుల కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా 2 లక్షల రూపాయలను అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డోకులపాడు సర్పంచ్ ప్రతినిధి వడ్డి కరుణాకర్‌లు పాల్గొన్నారు.

పురపరిపాలనశాఖ
పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం
టెండరు నోటీసు

రేఖా నం. 38/2023/E1 తే 30/08/2023దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో పురపాలక సంఘ సాధారణ నిధులతో మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 5 BOQ No's 815,865-866(2nd call) & 859-860 (3rd Call) అంచనా విలువ సుమారు రూ.92.74 లక్షలు

Bid Document Down load start Date & Time-	30.08.2023	11.00 AM
Bid Document Down load End Date & Time-	07.09.2023	03.00 PM
Bid Submission Closing Date &Time-	07.09.2023	03.30 PM
Bid Document Open Date & Time-	07.09.2023	04.30 PM

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో 15వ ఆర్థిక సంఘము మరియు UPHC నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 5 BOQ No's 801,808,843, 867-868 (1st Call) అంచనా విలువ సుమారు రూ.54.50 లక్షలు

Bid Document Down load start Date & Time-	30.08.2023	11.00 AM
Bid Document Down load End Date & Time-	14.09.2023	03.00 PM
Bid Submission Closing Date &Time-	14.09.2023	03.30 PM
Bid Document Open Date & Time-	14.09.2023	04.30 PM

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- నాగేంద్ర కుమార్.టి,
కమిషనరు,
పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం

ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: గొప్ప సాహిత్యం తెలుగు వైభవ రీతికి నిదర్శనం అని సన్ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ పొన్నాన జయరాం అన్నారు. స్థానిక సన్ డిగ్రీ, పీజీ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవహార భాషోద్యమకర్తగా గిడుగును కీర్తిస్తున్నామని, వారి కృషి అనిర్వచనీయం అని కితాబిచ్చారు. వారి జయంతి వేళ ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా భాష వ్యవహారం, వ్యక్తీకరణం, వ్యాకరణ రీతి, శైలీ రమ్యత అన్నవి వాటిపై ఆధార పడి ఉంటుందని, ఏ భాష అయినా సంభాషణలో భాగంగా మరింత స్థిరం అవుతుందని చెప్పారు. తెలుగు సాహిత్యంలో తెలంగాణ, ఆంధ్రాలో గొప్ప, గొప్ప కవులు వచ్చారని, వారంతా చేసిన సాహిత్య సేవ అనిర్వచనీయం అని కొనియాడారు. మార్నింగ్ రాగా డిజిటల్ డైలీ సంపాదకులు రత్నకిశోర్ శంభుమహంతి మాట్లాడుతూ నవ్య రీతులలో ఉండే సాహిత్యాన్ని మరింత ప్రోత్సహించేందుకు తమ సంస్థ ఎన్నడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులలో సృజనను వెలికి తీసేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రాంతీయ వాదం వచ్చాక కొన్ని అపోహలు,అడ్డుగోడలు వచ్చాయని వాటిని వద్దనుకుని మనిషి తత్వం ఒక్కటే ప్రామాణికం అని భావించి,సాహిత్యానికి సంబంధించిన కృషి కొనసాగిస్తుందని విశదీకరించారు. తమ సంస్థ సామాజిక ప్రయోజనార్థం సాహిత్యాన్ని కొత్త తరానికి పరిచయం చేసేందుకు నిత్యం సిద్ధమేనని అన్నారు. తెలుగు అధ్యాపకులు సంపతిరావు భవానీ ప్రసాద్ నేతృత్వాన జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎల్.కామేశ్, పి.జయరాం, పి.మురళీ కృష్ణ,మ్యాథ్స్ లెక్చరర్ ఎస్.కొండలరావు,కెమిస్ట్రీ లెక్చరర్ పి.గోవింద్, మ్యాథ్స్ లెక్చరర్ రమేశ్ నాయుడు, కెమిస్ట్రీ లెక్చరర్ జగన్,బోధనా,బోధనేతర సిబ్బంది అశోక్, రాజు, గౌతమి పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచన,వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. తొలుత గిడుగు చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి

పంతులు జయంతి సందర్భంగా కమిషనర్, కళాశాల విద్య ఉత్తర్వుల అనుసరించి ఈనెల 23 నుంచి 29 మంగళవారం వరకు తెలుగు భాషా వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు వ్యాసరచన పోటీలు, రెండవ రోజు క్విజ్ పోటీలు, మూడవరోజు వక్తృత్వపు పోటీలు, నాలుగవ రోజు చర్చాగోష్ఠి, ఐదవ రోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఉదయ్ కిరణ్ గారిచే అతిథి ఉపన్యాసం. ఆఖరి రోజు అనగా మంగళవారం సమాపణ ఉత్సవం నిర్వహించబడ్డాయని, ఈ కార్యక్రమమునకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ పి సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా గిడుగు రామ్మూర్తి పంతులు విగ్రహమునకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తెలుగు భాష గొప్పదనమును, తెలుగుజాతి గౌరవమును, తెలుగు ప్రాశస్త్యమును వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విద్వాన్ పైడి హరినాథ్ (అవధాన శిరోమణి), గిడుగు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిడుగువారి కుటుంబీకులైన గిడుగు సరస్వతి, గిడుగు సూర్యనారాయణ, పంపిన పదివేల రూపాయల చెక్కులను డిగ్రీ ఆఖరి సంవత్సరంలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థిని రమాదేవికి రూ.5,555లు, చెక్కును, డిగ్రీ రెండవ సంవత్సరంలో అత్యధిక మార్కులు వచ్చిన బుంగ సుకన్యకు రూ.3333లు చెక్కును, ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు వచ్చిన టి. భాగ్యశ్రీ కి రూ. 1111లు చెక్కును ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖగారు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ సాహితీ స్రవంతి అధ్యక్షులు వి.జి.కే. మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ రోనంకి హరిత, పరిపాలనాధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సోంపేట ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు ఏ.రామినాయుడు, ఎం.ప్రసాద్, అధ్యాపకులు ప్రవీణ్, యుగంధర్, కల్పన, సంధ్యారాణి, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బారువ కొత్తూరులో... మండలం బారువ కొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం పి.వైకుంఠరావు ఆధ్వర్యంలోతెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం తెలుగు భాషకు, క్రీడా రంగానికి వారు చేసిన కృషిని ఉపాధ్యాయులు వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.సత్యవతి, జి.తారకేశ్వరరావు, పి.లోకనాథం పట్నాయక్, జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : చాకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ ఆధ్వర్యంలో ధ్యాన్చంద్, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పుష్పాలంకరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వాళ్ళు చేసిన గొప్ప విషయాలను నెమర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బాదాన నారాయణరావు, తెలుగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కింజరావు భారతి, బగాది ఆనందరావు. తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జగదీష్, దాలయ్య, నారాయణరావు, చిన్నరావు, ఋషి, వైకుంఠ రావు, సుధారాణి, మురళీకృష్ణ,జ్యోతి, దుర్గారావు, మోహిని, రమేష్, క్రాంతి కార్యక్రమంలో భాగ్యస్వాములు అయ్యారు.

కేజీబీవీలో...

హిరమండలం: మండల కేంద్రం, హిర మండలం ఆర్టీసీ బస్టాండ్ కు దగ్గర లో ఉన్న కస్తూర్బాగాంధీ పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు

వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు ఆచార్య గిడుగు రామమూర్తి జయంతి, క్రీడ దినోత్సవం ను నిర్వహించామని స్పెషల్ అధికారిని సంపతిరావు కృష్ణవేణి తెలిపారు. ఉపాధ్యాయినులు గిడుగు రామ్మూర్తి పంతులు, హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం ఎస్ఓ కృష్ణవేణి మాట్లాడుతూ మహా కవులు మెచ్చిన భాషా తెలుగు అని, తెలుగు భాషకు ప్రపంచ వ్యాప్తంగా గిడుగు రామ్మూర్తి గుర్తింపు తెచ్చారన్నారు. తెలుగు భాష ఉన్నంత వరకు రామ్మూర్తి చిరస్మరణీయులుగా ఉంటారని ఆమె అన్నారు. అనంతరం క్రీడా కారుడు ద్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. ఉపాధ్యాయునిలు, విద్యార్థునిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలాగే హిరమండలం ప్రభుత్వప్రాథమికొన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం టి.కేశవరావు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్ఎం అన్నారు. అనంతరం విద్యార్థులు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో కిలారి రాంబాబు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గొర్లె కృష్ణవేణి,

సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : తెలుగు భాష దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆ పాటశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య ఆధ్వర్యంలో గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో ఆయా గ్రంథాలయాల అధికారులు కె కృష్ణారావు, బి రూపావతి లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు, మరువాడ , సీతానగరం, ఎంపీ యూపీ పాఠశాలల్లో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, ఆయా ప్రధానోపాధ్యాయులు తెలుగుభాషదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో, రాజీవ్, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, చిన్నారావు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, క్రిష్ణవేణి, సీఆర్పీ గిరి,

రోజా,దయాసాగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం, కోటబొమ్మాళి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు పలు పాఠశాలల్లో తెలుగు భాషా, క్రీడల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వాడుక భాషోద్యమ పితమహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హజరైన మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్వి. ప్రతాప్‌లు మాట్లాతూ గిడుగు వెంకట రామమూర్తి గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు పదాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకొచ్చారన్నారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం హరిశ్చంద్రపురం పాఠశాల ఉపాధ్యాయుడు ఎంఈవోలను, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూక లక్ష్మణరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. గోవిందరావు, ఉపాధ్యాయులు సామ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: దేశభాషలందు తెలుగు లెస్స అని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ మేరకు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో,కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకొని ఆకట్టుకున్న సాహిత్య గడియారం తెలుగు వ్యవహారిక భాష కోసం విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి తెలుగు భాషా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న పార్నింది. భగవతీ కృష్ణ శర్మ స్వయంగా రూపొందించిన సాహిత్య గడియారం"తెలుగు సాహిత కేలండర్" ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. మల్లేశ్వర రావు, స్థానిక మేజర్ పంచాయితీ సర్పంచ్ పూడి. లక్ష్మణరావు,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాజేశ్వరరావు,ఉపాధ్యాయులు ఆవిష్కరింపజేశారు.సాహిత్య గడియారం అందరినీ ఆకర్షణ జేసింది.తెలుగు గొప్పతనాన్ని అందరూ తెలుసుకునేలా ఉందని,తెలుగు భాష కోసం ఇటువంటి వినూత్న ప్రక్రియలను రూపొందించిన తెలుగు ఉపాధ్యాయులు పి.బి.కె శర్మ ను అందరూ అభినంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పి వాసుదేవరాణి,ఏ వెంకటరావు, టి రాధిక, ఏ. జ్యోతి,పి ఎస్ ఆర్ నాయుడు, జి.ప్రకాశ్,దిన రావు తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు,ఇతర తెలుగు భాషా ప్రియులు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. మాతృభాష లోనే ముందుగా పట్టు సాధించాలని,అప్పుడే అన్నిసబ్జెక్టులను సులభంగా అధ్యయనం చేయవచ్చన్నారు. విషపరిజ్ఞానానికి, భాషకు మధ్య సంబంధం వుందన్నారు.ముందుగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. జె. పాపారావు,కె. ఉగాది నాయుడు, జి. విష్ణుమూర్తి, పి. హరి, బి. శ్రీను బాబు, కె. కరుణశ్రీ, డి. రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని బి గొనపపుట్టుగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం,జాతీయ కీడ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు కగేశ్వరరావు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ క్రిడా దినోత్సవం సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబురావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జగతి పూడి వెంకటరమణ విజ్ఞాన భారతి, కే కొత్తూరు లోని ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఢిల్లేశ్వర్ రావు అనిల్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం పురస్కరించుకుని గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని,క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు,ధ్యాన్చంద్ ఫోటోలు వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో అలంకరించారు. అనంతరం విద్యార్థులు మాతృభాషా దినోత్సవం యొక్క గొప్పతనాన్ని ప్రసంగించారు ప్రతి ఒక్క విద్యార్థి ఒక దేశభక్తి గీతం,ఒక నీతి పద్యం పఠనం చేసి దాని యొక్క భావాన్ని తెలియజేశారు. ద్యాన్ చంద్ యొక్క జీవిత చరిత్ర విద్యార్థి దశ నుంచి క్రీడల యొక్క ప్రాముఖ్యతను సోషల్ టీచర్ నాగేశ్వరరావు తెలియజేశారు.ఈ కార్యక్రమాలను నిర్దేశించి ప్రిన్సిపాల్ బిందు మాధవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్: తెలుగు భాష కు గుర్తింపు తీసుకు వచ్చిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా నగరం లోని కాకినాడ శ్రీ ఆదిత్య కళాశాల లో తెలుగు భాషా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాసుబిల్లి కృష్ణారావు, దాసరి రామారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ వీ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగు వాడుక భాష ను ప్రపంచ దేశాలలో పేరు తీసుకు రావడం లో గిడుగు కృషి మరువలేనిది అని, ఆయన మన జిల్లా వాసి కావడం గర్వకారణం అన్నారు. నేటి రోజుల్లో మాతృభాష ను మనమందరం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, తెలుగు వాడిగా మనందరి బాధ్యత అన్నారు. గిడుగు చిత్ర పటానికి పూలమాలలు వేసి గిడుగు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ బీ వీ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ డీ. విక్రమ్ వర్మ, తెలుగు అధ్యాపకులు కె. అధినారాయన, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలాస: ప్రథమ భారతీయ భాషా శాస్త్రవేత్త, తెలుగు వెలుగు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సదర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ప్రజాసంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం స్థానిక రంగం కార్యాలయంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా రంగం రాష్ట్ర అధ్యక్షులు కొనారి హేమసుదన్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపధ్యంలో తెలుగు భాష సాహిత్యాలపై దాడి జరుగుతుందని, దీనిని ఎదుర్కొవాల్సిన అవసరముందన్నారు. భావ వ్యక్తికరణకు మాతృభాషే కీలకమని, నేడు అంతరించిపోతున్న భాషలో తెలుగు భాష ఉండడం విచారకరమన్నారు. తెలుగు బాష సంస్కృతులను కాపాడుకోవడమే తెలుగు వ్యవహారిక భాషలో పుస్తక రచన చేయాలని ఉద్యమించి, సాహిత్యాన్ని సామాన్యుడికి చేరువ చేసిన గిడుగు రామ్మూర్తికి తెలుగువారిచ్చిన ఘనమైన నివాళు అన్నారు. తెలుగు భాషా ప్రాధాన్యత పెరగాలంటే ప్రభుత్వ పాలన వ్యవహారాలు తెలుగుభాషలోనే జరగాలని కోరారు. కార్యక్రమంలో రంగం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబ్బ రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బెందాళం రాజేష్, చిక్కోలు జగదీష్, పరపటి మూర్తిలు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, కథలు, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు

శ్రీకృష్ణదేవరాయులు భువనవిజయంలో కవుల వేషాధారణ ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, చెల్లూరు పద్మలోచనం, ఈశ్వరరావు, రజనికుమారి, లక్ష్మీబాయిలు పాల్గొన్నారు.

---

1 నుండి 'బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారంటీ'

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : రాష్ట్రంలో అవినీతి పెరిగిపోతుందని, వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందుతున్నారని, ప్రజలకు అండగా ఉండేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1 నుంచి బాబు ష్యూరిటి భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. పలాస ప్రైవేటు కళ్యాణ మండపంలో నియోజకవర్గం పరిధిలో ఉన్న టీడీపీ నాయకులు కార్యకర్తలతో మంగళవారం బాబు ష్యూరిటి భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ పథకాలు వివరించి ప్రజల సంక్షేమానికి చంద్రబాబు గ్యారంటీ తెలియజేయాలని కోరారు. 45 రోజులు పాటు జరగనున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రతిఒక్కరూ బాధ్యతగా ప్రజలకు చేరువ కావాలని కోరారు. వైసిపి అరాచక పాలన ప్రజలకు వివరిస్తూ మరోవైపు టిడిపి భవిష్యత్తు లోని సంక్షేమ పథకాలు వివరించాలని కోరారు. అనంతరం రాబిన్ శర్మ టీమ్ అజెయ్, సిద్దార్థ టిడిపి నాయకులు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కామెష్, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్,పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మందస మండల పార్టీ అధ్యక్షుడు దుర్యోధన, గాలి కృష్ణ, మల్లా శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శులు రుద్రయ్య, నవీన్, సంతోష్, కర్ని రమణ, క్లస్టర్, యూనిట్, బూత్, ఇంఛార్జిలు, ఐటీడీపి కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు రాయుడు ఆర్థిక సాయం

కుమారుడు జన్మదినం సందర్భంగా విరాళం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండల తెలుగుదేశం పార్టీ యువత ఉపాధ్యక్షుడు, మేఘవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు సూరాడ రాయుడు అన్నార్తులు కు అన్నదానం నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ కు 5000రూపాయలు విరాళం అందజేశారు. తన కుమారుడు సూరాడ ఆదిత్య జన్మదినోత్సవం సందర్భంగా, తనవంతు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ,గత కొంతకాలంగా టెక్కలి నియోజకవర్గము టెక్కలి, కోటమ్మాళిలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్ కు ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారని ఆయన తెలిపారు. అన్నదానం మహాదానం నినాదంతో తన వంతుగా చిరు సహాయం చేశానని ఆయన తెలిపారు.

సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జలుమూరు : మండల, చిన్న దుగాం గ్రామ సర్పంచ్ పీస శ్రీనివాసరావు ఇటీవలే అనారోగ్యంతో ఇబ్బంది పడి హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకొని ఇంటికి వచ్చారని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు -ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి వారిని కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రేమ్ 2.0 సందర్భంగా ప్రజలకు, దస్తావేజు లేఖరులకు జరుగుతున్న నష్టంను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపు మేరకు బుధవారం, గురువారం మండల దస్తావేజు లేఖరులు పెన్‌డౌన్ చేస్తున్నామని దస్తావేజు లేఖర్లు పి. బాస్కరరావు, శిరసాన శ్రీనివాస్, ఎన్.మురళి తదితరులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక సబ్‌రిజిష్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ తెచ్చిన కార్డుప్రేమ్ 2.0 సందర్భంగా దస్తావేజు లేఖర్లు మంతా రోడ్డున పడాల్సి వస్తుందని, ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు పి. శ్రీకాంత్, ఆర్. సురేష్‌కుమార్, యు. లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

ఇసుక దోపిడీపై తహశీల్దార్‌కు టీడీపీ ఫిర్యాదు

విశాలాంధ్ర-కొత్తూరు : వైసీపీ నాయకులు అధికారం అండదండల.తో మండలం నివగాం ,ఆకుల తంపర గ్రామాల వద్ద వంశధార నది అక్రమ ఇసుక నిల్వలు, తవ్వకాలపై తెలుగుదేశం నాయకులు మంగళవారం తహసీల్దారుకు, పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. చట్టపరంగా ఈ అక్రమ నిల్వలు, తరలింపుపై చర్యలు తీసుకోవాలంటూ ఈ ఫిర్యాదులో టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, టీడీపీ మండల అధ్యక్షులు పాత్రుకొండ మోహనరావు, పార్టీ యూనిట్ కన్వీనర్‌లు అగతముడి అరుంకుమార్, నెల్లి అచ్చుతరావు, పార్టీ మండల కార్యదర్శి గెడ్డవలస కమలాకర్, చింతాడ కోటేశ్వరరావు తదితులున్నారు.

విధ్యార్థులు ఆంగ్లంలో నైపుణ్యాన్ని సంపాదించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: నేటి పోటీ ప్రపంచంలో విధ్యార్థులు తాము కోరుకున్న రంగంలో ఉన్నత స్థితి పొందాలంటే ఆంగ్లంలో పూర్తి నైపుణ్యాన్ని సంపాదించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.వి.లత అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్.ఈ.పి-2020లో భాగంగా ఏపిసిసిఈ వారిచే ఉన్నతి యుఎన్ఎక్స్‌టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్, లత మాట్లాడుతూ ఉన్నతి కార్యక్రమం ద్వారా విధ్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు మానవతా విలువలు నేర్చుకున్నట్లయితే పోటీ పరీక్షలకు మరింత విజ్ఞానాన్ని సముపార్జించుకున్నట్లవుతుందని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడల దినోత్సవం సంధర్భంగా క్రీడలు మానసిక, శారీరిక వికాసానికి, ఆరోగ్యానికి సహకరిస్తాయని అన్నారు. విధ్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లయితే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించటమే కాక దేశ చరిత్రను దిశ, దశలను ప్రభావితం చేయుటకు తోడ్పడుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్, ఉన్నతి కోఆర్డినేటర్, పి.శ్రీవిధ్య, మాస్టర్ ట్రైనర్, జి.పద్మావతి, కె.భోగేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవి వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-గార: హెచ్ఐవి వ్యాధితో పాటు సుఖ వ్యాధులు గురించి ప్రతిఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని డిఎల్ఏటిఓ డాక్టర్ అనురాధ తెలియజేశారు. నగరంలోని స్థానిక వరం రెసిడెన్సిలో సోమవారం, మంగళవారం ఏపైకేపిలకు నిర్వహించిన ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ క్యాంప్ వర్క్ షాప్ లో భాగంగా పలు సూచనలు సలహాలను అందించారు. హెచ్ఐవి వ్యాధి సోకకుండా ప్రివెన్షన్ సర్వీసులు తీసుకోవాలని అనురాధ అన్నారు. శ్రీకాకుళం వన్ స్టాప్ సెంటర్ ఎస్ఐ రేణుక మాట్లాడుతూ ముఖ్యంగా సమాజంలో ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరి చరవాణిలో కచ్చితంగా దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దిశ యాప్ ఉండడంతో ఆపద సమయంలో బయటపడవచ్చునని అన్నారు. ఆర్ బి ఎస్ కే మేనేజర్ అప్పలనాయుడు, డిపిఎం ఉమామహేశ్వర రావు, ఎస్బిఐ కౌన్సిలర్ శ్రీనివాసరావు వర్క్ షాప్ కు హాజరయ్యే వారినుద్దేశించి మాట్లాడారు. వీహెచ్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జైరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీవైసి,ఎల్టి చౌదరి ఎల్ డబ్ల్యు ఎస్ సూపెర్వైసోర్ ఎల్ డబ్ల్యు సహాయంతో 25 మంది పార్టిసిపేంట్స్ కు హెచ్ఐవి,సిఫిలిస్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఏ ఎస్ ఐ రేణుక, విహెచ్ఎస్ రామకృష్ణ,డి ఎల్ ఎస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, రాంప్రసాద్, వి హెచ్ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశలోని దిశానిర్దేశం చేసుకోవాలి

కరస్పాండెంట్ లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి : ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే దిశ నిర్దేశం చేసుకోవాలి తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని శ్రీ కళ్యాణి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి జూనియర్ కాలేజ్ లో ఫేర్వెల్ డే ఫంక్షన్ శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్రావు అధ్యక్షతన శ్రీ కళ్యాణి కళావేదికలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ లోల్ల రాజేష్, డాక్టర్ రాంజీ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాజేష్ తండ్రి ,శ్రీ కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫౌండర్ కీర్తిశేషులు లోల్ల నారాయణమూర్తి చిత్రపటం కు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం రాజేష్, డాక్టర్ రాంజీ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే గోల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మన ప్రాంత విద్యార్థులు జేఈఈ, ఐటీ లో మంచి ర్యాంకులు సాధించి ఉద్దాన ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండి బిందు మాదివి,సిఆర్పి తులసి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చు

విశాలాంధ్ర-కవిటి : విద్యార్థులు యోగ చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తి,మనసు ప్రశాంతత లభిస్తుందని ఎస్విజే విద్యాసంస్థల చైర్మన్ బివివి ప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎస్విజే విద్యాసంస్థల డిగ్రీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, జూనియర్ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అండ్ హార్ ఘర్ ధ్యాన్ ఆల్ కార్యక్రమం కల్పన(శ్రీకాకుళం) ఆధ్వర్యంలో యోగసనాలు మరియు సుదర్శన చక్రం సూర్య నమస్కారాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ విద్యార్థులు యోగ చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తి మరియు మనసు ప్రశాంతత లభిస్తుందని యోగ విద్యార్థులు దిన చర్యగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.అజేంద్ర, ఎస్ వి జె ప్రిన్సిపాల్స్ ఎం. భాస్కర్‌రావు, పి.సత్యనారాయణ, సిహెచ్ జోష్,జె . భీమరావు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

టొయోటా రూమియన్ బుకింగ్‌లు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం), ఈరోజు అధికారికంగా బుకింగ్‌ల ప్రారంభాన్ని , దాని తాజా ఆఫర్ పూర్తి సరికొత్త టొయోటా రూమియన్ ధరలను ప్రకటించింది. దీనిని ఆగస్ట్ నెల ప్రారంభంలో విడుదల చేశామని టీ కే ఎం సేల్స్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ చెప్పారు. ఇది వినియోగదారుల నడుమ పూర్తి ఉత్సాహాన్ని కలిగిస్తుంది. ఆరు గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్న ఈ అసాధారణమైన కొత్త కాంపాక్ట్ బీ ఎంపీవీ దాని సాటిలేని స్థలం సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందన్నారు. టీకేఎం తాజా ఆఫర్ ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధరలలో రూ. 10,29,000నుండి రూ. 13,68,000లో లభిస్తుందని, దీని డెలివరీలు సెప్టెంబర్ 8 నుండి ప్రారంభమవుతాయన్నారు. ఈ 7-సీటర్ ఎంపీవీ నియో డ్రైవ్ (ఐ ఎస్ జీ) టెక్నాలజీ మరియు ఈ-సీ ఎన్ జీ టెక్నాలజీని కలిగి ఉండటంతో పాటుగా 1.5-లీటర్ కే సిరీస్ పెట్రోల్ ఇంజన్‌తో శక్తివంతమైనదని తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కె.టి రోడ్డు విస్తరణలో భాగంగా కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాలు వేసేందుకు చర్యలు తీసుకున్నామని దీని పర్యవాసనంగా ఈ నెల 30 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు 4 రోజులు పాటు విద్యుత్ సరఫరాను ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు నిలుపుదల చేస్తున్నామని ప్రజలు సహకరించాలని పలాస ఎ.ఇ జి.ప్రసాద్ కోరారు. కాశీబుగ్గ నిత్యానందనగర్, సంతమైదాన ప్రాంతం, బిఎస్ఎన్ కార్యాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ రోడ్డు, శ్రీనివాసలాడ్జి దిగువ గాంధీనగర్, న్యూకాలని, చేపల బజారు, తిలక్‌నగర్, డాక్టర్ మల్లేశ్వరరావు రోడ్డు, గున్నేశ్వరనగర్, కాశీబుగ్గ ఎస్‌బిఐ వీధి, పోలీసు స్టేషన్ రోడ్డు, దుర్గా మండపం, కాశీబుగ్గ బస్టాండ్ ప్రాంతం, ప్యారడైజ్ హోటల్ వెనుక ప్రాంతం, హరిశంకర్ సినిమా హాలు నుంచి మూడురోడ్ల కూడలి వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మానవ హక్కుల కౌన్సిల్ ఉచిత సలహాదారునిగా శ్రీనివాస్

విశాలాంధ్ర-సోంపేట : స్థానిక భారతీయ మానవహక్కుల కౌన్సిల్ ఉచిత సలహాదారునిగా సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు, హృదయం ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శ్రీకాకుళంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా న్యాయమూర్తి జునాద్ అహ్మద్ మౌలానా, క్రైమ్ బ్రాంచ్ ఎడిషనల్ ఎస్‌పి విఠలేశ్వర్, జిల్లా అదనపు ఎస్‌పి పిప్పేస్వామి, భారతీయ మానవహక్కుల కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు తదితరుల ఆధ్వర్యంలో ఈ బాధ్యతలు అప్పగించినట్లు శ్రీనివాస్ తెలిపారు. సోంపేటతో పాటు పరిసర ప్రాంతాల్లో హృదయం ఫౌండేషన్ ద్వారా విరివిగా రక్తదాన శిబిరాలు రోటరీ క్లబ్ అధ్యక్షునిగా అనేక అభివృద్ధి సేవా కార్యక్రమాలు కరోనా కాలంలో పేదలకు సేవా కార్యక్రమాలు, తిత్లీ తుఫాన్ సమయంలో పేద వర్గాలకు నిత్యావసరాలు సరఫరా మొదలైన కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సామాజిక సేవలకు తాను గుర్తించి సలహాదారుగా నియమించడం ఆనందంగా ఉందని తనకు అప్పగించిన బాధ్యతల ద్వారా సోంపేట పరిసర ప్రాంతాల్లో అన్యాయానికి గురైన పేద, సామాన్య వర్గాలకు అవగాహన, చైతన్యం కల్పించి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని అన్నారు.

చైతన్య దీపిక హర్షం : సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్యదీపిక దుద్ది శ్రీనివాస్‌కు పదవి పట్ల మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. అధ్యక్షుడు దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దుద్ది వీర్రాజు మాట్లాడుతూ శ్రీనివాస్ వంటి సేవాభావం ఉన్న వ్యక్తికి ఇటువంటి పదవి ఇవ్వడం సమ్మతమని అన్నారు. అలాగే సోంపేట రోటరీక్లబ్ సభ్యులు, హృదయం ఫౌండేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

రచనలు సమాజంను జాగృతం చేస్తాయి : ప్రముఖ వైద్యులు మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : రచనలు సమాజాన్ని జాగృతం చేసి ప్రజలను ఆలోచింపజేస్తాయని ప్రముఖ గుండె వైద్య నిపుణులు మల్లేశ్వరరావు, డాక్టర్ తెప్పల ఆనంద్, కళింగసీమ సాహిత్య సంస్థ అధ్యక్షులు సన్నశెట్టి రాజశేఖర్‌లు అన్నారు. మంగళవారం కాశీబుగ్గ గణపతి రెసిడెన్సిల్‌లో రచయిత, జర్నలిస్టు వంకల రాజారావు (నిశితాసి) కలంలో జాలువారిన "కవ్వం' (కవితలు, గేయాల సంపుటి)ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం బాధలను, గాధాలను వాళ్లకు జరిగే అన్యాయాలను దోపిడీ అణిచివేతలను, ప్రజలు చేసే పోరాటాలను, త్యాగాలను కళింగ సీమ అస్తిత్వాన్ని రచయిత వంకల రాజారావు ఒడిసి పట్టి ఉంచిన రచనల సంకలనమే కవ్వమంటూ కొనియాడారు. ప్రజలను ఉత్తేజ పరిచిన పాటల, కవితల సమాహారమే కళింగ సీమ సాహిత్య సంస్థ ప్రచురుణగా ఈ కవ్వం అందుకోవడం సంతోషంగా ఉందని పుస్తక ఆవిష్కర్త డాక్టర్ ఖగేశ్వరరావు అన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా పురస్కారించుకొని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కవ్వం ఆవిష్కరించుకోవడం సముచితమని అన్నారు. సన్నశెట్టి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రచయిత వంకల రాజారావు, సమీక్షకులుగా ప్రముఖ కవి స్వామినాయుడు, వక్తలుగా ఉత్తరాంధ్ర జానపద సాహిత్య పరిశోధక రచయిత బద్రి కూర్మారావు, చిక్కోలు జగదీష్, కుత్తుం వినోద్, రవీంద్రలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాకళాకారులు హేమసుందర్, శాలిన అశోక్, గుమ్మడి సాంబమూర్తి, దాసరి తాతారావు, కె.సోమేష్, సొర్ర రామారావు, జె.గజలక్ష్మీ, కంచరాన భుజంగరావు, లండ సాంబమూర్తి, బమ్మిడి సుబ్బారావు, కోటేశ్వరరావు, తాండ్ర ప్రకాష్, మామిడి కోదండరాంలు పాల్గొన్నారు.

ఇసుకాసుర మాఫియాపై చర్యలు తీసుకోండి : కూన రవి ఫిర్యాదు

విశాలాంధ్ర-పొందూరు: మండలం సింగూరు ఇసుక ర్యాంపులో ఇష్ట రాజ్యంగా విచ్చలవిడిగా అక్రమ ఇసుక తవ్వకాలతో పెట్రేగిపోతున్న ఇసుకాసుర మాఫియా పై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ తో కూడిన దేశం నేతల బృందం మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన నినాదాలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారని భారీ యంత్రాలను నదిలో దించి నది గర్భాన్ని తొలి చేసిన ఎటువంటి చర్యలు లేవంటూ మండిపడ్డారు. రాత్రింబవళ్లు లేకుండా యదీచంగా ఇసుక అక్రమ రవాణా అవుతుందని వేల టన్నుల ఇసుక పక్కదారి పడుతుందని కళ్ళముందే అక్రమ దందా సాగుతున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం న్యాయం కాదంటూ గలమెత్తి గర్జించారు. అనంతరం నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ తవ్వకాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సి ఎస్ డి టి తో పాటు స్థానిక ఎస్సై లక్ష్మణ్ రావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు గాడు నారాయణరావు,జిల్లా తెలుగు యువత సంయుక్త కార్యదర్శి బలగా శంకర భాస్కరరావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బాదాన శేషగిరి నాయుడు, ఆందల వలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంయుక్త కార్యదర్శి సిపాన శ్రీ రంగనాయకులు, జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు చింతాడ వెంకట వాసుదేవరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన్న రంగ, సాయిబాబా వీవర్ సొసైటీ మాజీ అధ్యక్షులు కాలేపు శ్రీనివాసరావు, తెలుగు రైతు ప్రతినిధులు కొండల రాజారావు, శ్రీను రామారావు బందారి లతోపాటు పలు ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-టెక్కలి : స్థానిక జిల్లా ఆసుపత్రిలో యన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంటును ఆ సంస్థ ట్రస్టీ నారా భువనేశ్వరీ మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఆక్సిజన్ అందించి ఎంతో మందికి ఆరోగ్యమైన చికిత్సను మెరుగుపరచవచ్చని, ఈ అవకాశాన్ని కల్పించినందుకు ట్రస్ట్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యన్ టి ఆర్ ట్రస్ట్ సభ్యులు, టెక్కలి నియోజకవర్గం పరిధిలో గల నాలుగు మండలాల తెదేపా అధ్యక్షులు, మహిళా నాయకురాలులు, తెలుగుయువత, ఐటిడిపి, టియన్ యస్ యఫ్ కమిటీ ప్రతినిధులు మరియు తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ఉద్యమంలా జరుగుతుంది

యల్.టు డిజిటల్ సురేష్

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలం చేపేనపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ అభ్యుదయ రైతు నక్క చిరంజీవి ఆధ్వర్యంలో పలు మీడియా సిబ్బంది వారు చేపేనపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో సాధారణ పద్ధతి వరి సాగు కి లైన్ షోయింగ్ పద్ధతి కి గల వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే సురేష్ సాగు చేస్తున్న వరి కాంపాక్ట్ బ్లాక్ లో గట్లు పై కూరగాయల పంటల సాగు గురించి వాటి వలన ఉపయోగాలు గురించి చర్చించారు. అభ్యుదయ రైతు నక్క చిరంజీవి యొక్క చెరుకు కాంపాక్ట్ బ్లాక్ లో ప్రకృతి వ్యవసాయంలో బెల్లం తయారీ గురించి అలాగే మార్కెటింగ్ ఎలా చేస్తున్నారు తిరుపతి దేవస్థానానికి బెల్లం ఏ విధంగా పంపించారు మొదలైన పలు అంశాలు గురించి క్లుప్తంగా చర్చించారు. అలాగే శ్రీవరి సాగు ఏ విధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తిరుపతిరావు, లక్ష్మి, కృష్ణవేణి, జగన్ మరియు జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రాచీన భాషగా తెలుగుకు విశేష గుర్తింపు

వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రాచీన భాషగా తెలుగు విశేష గుర్తింపు లభించడం తెలుగు ప్రజలందరికీ ఎంతో గర్వకారణమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీలో మంగళవారం నిర్వహించిన మాతృభాష దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సాహితీ ప్రియులు వ్యవహారిక భాషలో రచనలు చేయాలన్నారు. సవర భాష పరిశోధకుడు, సాహితీవేత్త డాక్టర్ అల్లం శెట్టి చంద్రశేఖర రావు మాట్లాడుతూ తెలుగు భాషను ప్రజల భాషగా పత్రిక భాషగా మార్చిన ఘనత గిడుగు రామ్మూర్తి పంతులుదే అన్నారు. ఏయు ఇంజనీరింగ్ కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ ఆచార్య పిఎస్ అవధాని మాట్లాడుతూ గిడుగు తెలుగు భాషకు చేసిన కృషిని పద్యాల రూపంలో వివరించారు. అఖిల భారతీయ శిక్షణా సంస్థ అధ్యక్షుడు డి రామకృష్ణ మాట్లాడుతూ వ్యవహారిక భాష గొప్పతనాన్ని పరిశోధనను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ ఏ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్, తెలుగు విభాగం సమన్వయకర్త డాక్టర్ కల్లేపల్లి ఉదయ్ కిరణ్ డాక్టర్ యు శాంతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వర్సిటీలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- ట్రిపుల్ ఐటీ లో... ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ లో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు ధ్యాన్చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు మాట్లాడుతూ గిడుగు తెలుగు భాషకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఎల్ సుధాకర్ బాబు, ఏవో ముని రామకృష్ణ, అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలు డ్వాక్రా మహిళలకు సకాలంలో అందించాలి

డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ విద్యాసాగర్

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సకాలంలో అందజేయాలని డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. ఆయన స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం, సారవకోట మండలాలకు చెందిన వెలుగు సీసీ, సీఎఫ్‌లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు అందజేస్తున్న రుణాలు, వడ్డీలను, రుణాల రికవరీలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా సంఘాలకు రుణాలు పూర్తి అయిన వెంటనే కొత్తరుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం అందించే వడ్డీ సకాలంలో సంఘాల ఖాతాలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగుసీసీ , వెలుగు ఏపీఎం రాము, నాలుగు మండలాల వెలుగు ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన బుర్లే శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పాతపట్నం: వైకాపా జిల్లా కార్యదర్శిగా బూర్లె శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేసి తన అనుచరులతో కలసి తొలిసారిగా పాతపట్నం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం ఇచ్చి దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీలో జిల్లా కార్యదర్శిగా స్థానం కల్పించిన స్థానిక ఎంఎల్ఏ రెడ్డి శాంతికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడి పనిచేస్తానని ఎమ్మెల్యే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

డ్రోన్ సాగు ద్వారా రైతు అభివృద్ధి

డ్రోన్ సాగును ప్రారంభించిన కృష్ణదాస్

విశాలాంధ్ర-పోలాకి : వ్యవసాయంలో డ్రోన్‌ల సాంకేతిక సహాయాన్ని తీసుకుని సాగును సులభతరం చేసే కార్యక్రమాన్ని తన స్వగ్రామం మబుగాం నుంచి మాజీ డిప్యూటీ సీఎం, సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ ప్రారంభించారు. మంగళవారం డ్రోన్ ల ద్వారా పురుగు మందులు పిచికారీ చేయడానికే పరిమితం కాకుండా.. విత్తనాలు, ఎరువులు చల్లడం.. పంటలో చీడపీడలు, తెగుళ్లను, పూత, కొత పరిస్థితిని గుర్తించేలా ఫొటోలు తీయడం.. దిగుబడి ఏ మేరకు వచ్చే అవకాశం ఉందనే అంచనా వేసేందుకు వీలైన సమాచారం సేకరించడానికి వీలుగా డ్రోన్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందనీ ఈ సందర్భంగా ఆయన అన్నారు. డ్రోన్లను సరైన తీరులో వినియోగించడం ద్వారా.. సాగులో పురుగు మందులు, ఎరువుల వృధాను అరికట్టవచ్చని, కూలీల కొరతకు చెక్ పెట్టవచ్చని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. సాంకేతికతకు అనుగుణంగా రైతులు దశలవారీగా ఈ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని కృష్ణ దాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కే.శ్రీధర్, వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు శిమ్మ నేతాజీ, పోలాకి ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగి నాయుడు, పలువురు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తోట అప్పారావు తదితరులు ఉన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి : మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గల డ్వాక్రా సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం పలాస ఇందిరాచౌక్ వద్ద డ్వాక్రా సంఘాల మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహా క్యాంటీన్ మరియు తినుబండరాల షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహా క్యాంటిన్‌లో 40 రూపాయలకే నాణ్యమైన భోజనాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. క్యాంటిన్‌లో అన్నం, కూర, సాంబారు, పెరుగు కలిపి అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా పి.డి కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్లు బోర క్రిష్టారావు, మీసాల సురేష్‌లు, కౌన్సిలర్లు సవర సోమేష్, పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ భవానిశంకర్‌లు పాల్గొన్నారు.

గోకర్లపల్లి పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

- పంచాయతీ ఓటర్ లిస్టు అక్రమాలపై ఈసీ చర్యలు

- ఈ వోఆర్డీకి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-పొందూరు: వైసీపీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి ఓటర్ లిస్టు తారుమారు, అక్ర మాలకు పాల్పడిన గోకర్ణపల్లి పంచాయతీ సచివాలయ కార్యదర్శి వి. గోవిందరావుపై ఎన్నికల కమిషన్ సస్పెన్షన్ వేటు వేయగా ఈవో ఆర్డీ వి. మురళికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.. మండలం గోకర్ణ పల్లి పంచాయితీలో 2 వ వార్డుకు ఈ నెల ఉపఎన్నిక జరగాల్సి ఉంది. అయితే పంచాయతీ కార్యదర్శి వి. గోవిందరావు అధికారపార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి పాత ఓటరు లిస్టును ట్యాంప్ చేసి లిస్టులో ఉన్న చాలా పేర్లను తొలగించి మిగిలన వారులో ఉన్న ఓటర్లతో పంచాయతీ ఓటరు లిస్టును రూపొందించారని టీడీపీ వర్గీయులు గుర్తించారు. దీంతో మదర్ ఓటర్ లిస్టుకు పంచాయతీ కార్యదర్శి రూపొందించిన ఓటరు తీసుకు చాలా వ్యత్యాసం ఉన్నట్లు ఆధారాలతో ఎన్నికల కమిషను పిర్యాదు చేస్తారు. దీం తో ఉప ఎన్నికను ఎన్నికల కమిషన్ ప్రాథమిక ఆధారాలతో వాయిదావేసింది. పూర్తి విచారణ అనంతరం ఓటరు లిస్టులో అక్రమాలు వాస్తవమని తేలడంతో ఈ వోఆర్డీకి షోకాజ్ నోటీసు జారీ చేయడంతోపాటు పంచాయతీ కార్యదర్శిని సస్పెండు చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు జిల్లా పంచాయతీ కార్యలయ వర్గాలు స్పష్టం చేస్తాయి.

మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : స్థానిక సంస్థల ద్వారా పంచాయతీ కార్యదర్శులు మెరుగైన సేవలు అందించాలని జడ్పీసీఈఓ ఆర్ వెంకట్రామన్ అన్నారు. స్థానిక టీటీడీసీ మహిళా ప్రాంగణంలో జిల్లాలోని 30 మండలాలకు చెందిన గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు ఆరు రోజులపాటు నిర్వహించనున్న పునఃశ్చరణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్ లకు అనుమతులు ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులను నిబంధనలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు. పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఆక్రమణలపై కూడా కార్యదర్శులు స్పందించాలన్నారు. స్థానిక సంస్థలు పంచాయతీ సమావేశాల నిర్వహణరుల పెంపొందింపు ఇంటి పన్ను వసూళ్ల తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో 596 మంది పంచాయతీ కార్యదర్శులు ఉండగా వీరికి నాలుగు విడతల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్సి జిల్లా సమన్వయకర్త పివి రాజు డిటిఎమ్ ఎస్ లోకనాథరావు, మాస్టర్ ట్రైనీలు పి సింహాచలం, కే సూర్యనారాయణ భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

గిడుగు స్వగ్రామంలో భాషా దినోత్సవం

విశాలాంధ్ర-ఆమదాలవలస : భాషా దినోత్సవ సందర్భంగా వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని వారి స్వగ్రామం అయిన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గ సరుబుజ్జిలి మండలంలోని పర్వతాల పేట గ్రామం లో వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పట్లో తెలుగు భాష కోసం కందుకూరి, గురజాడ, గిడుగు రామ్మూర్తి లాంటి వారు ఎంతో కృషి చేసి మన భాషకు గౌరవం అందేలా చేశారని, కానీ దురదృష్ట వశాత్తూ ప్రస్తుత రోజుల్లో అంతా మారిపో యిందని, ఇంగ్లీషు మీడియం చదువులతో తెలుగు ఉనికి తగ్గుతూ వస్తోంది అని వాపో యారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళి మోహన్, జనార్ధన్, సాగర్, ప్రసాద్ మరియు స్థానికులు పూల మాల వేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వానికి సోపానాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ధ్యాన చంద్ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్లో క్రీడా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ దేవదత్తానంద్ విద్యార్థులను ఉద్దేశించి క్రీడలు శారీరిక దారుడ్యానికి దోహదపడతాయని, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడానికి క్రీడలు ఎంతైనా అవసరమని తెలియజేశారు. విశిష్ట అతిథిగా వచ్చిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఇందిరా ప్రసాద్ విద్యార్థులు ఉద్దేశించి ధ్యానచంద్ జీవిత విశేషాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర-పొందూరు : తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన గురుతర బాధ్యత సమాజంపై ఉందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు పసుమర్తి రామ మనోహర్ అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన సమావేశానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. విశ్రాంత తెలుగు రీడర్ డా.ఎ.చంద్రశేఖరరావు వ్యవహారిక భాషోద్యమానికి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. నామవిజ్ఞానవేత్త వాండ్రంగి కొండలరావు తెలుగు భాషాభివృద్ధికి ఆబాల గోపాలం పెద్ద బాలశిక్షను చదవాలని కోరారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాలిశెట్టి వెంకట్రావు, తెలుగు జె.ఎల్ అదపాక అచ్యుతరావు,క్రీడా శిక్షకుడు దండా ఉదయకుమార్ తదితరులు మాట్లాడారు.ఇదే వేదికపై చంద్రశేఖరరావు, కొండలరావులను ఘనంగా సత్కరించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

దస్తావేజు లేఖరులకు మనుగడ ఉండదు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ నూతనంగా రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశ పెట్టబోతున్న కార్డు ప్రైమ్ 2.0 వలన దస్తావేజు లేఖరులు స్టాంప్స్ అమ్మకందారులకు మనుగడ ఉండదని పలాస కాశీబుగ్గకు చెందిన దస్తావేజు లేఖరులు అన్నారు. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 30 నుంచి రెండురోజులు పాటు నిరసనగా "పెన్‌డౌన్" చేసేందుకు నిర్ణయించారు. ఈ రెండురోజులు పాటు దస్తావేజులు రాయడం గాని, ఈసి నకలు వంటి కార్యకలాపాలు నిర్వహించమని తెలిపారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సబ్ రిజిస్ట్రేషన్ ఎం.తవిటయ్యకు అందజేశారు. కార్యక్రమంలో లేఖరులు, స్టాంప్స్ అమ్మకందారులు, కంప్యూటర్ ఆపరేషన్లు పాల్గొన్నారు.

మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పలాస : మహిళల సాధికారతే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో నిర్వహించిన సమావేశంలో పి.డి కిరణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గల డ్వాక్రా సంఘాలకు కోట్లాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నామని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి మోహన్, స్వప్నలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల రెండురోజుల పెన్ డౌన్ కార్యక్రమం

- ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేఖంగా ఉద్యమం

విశాలాంధ్ర -పొందూరు: ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం కారణంగా రాష్ట్రంలో రిజిష్టర్ కార్యలయాలపై ఆధారపడిఉన్న వేలాదిమంది దస్తావేజులేఖర్లు, డీటీపీ ఆపరేటర్లు రోడ్డును పడుతున్నారని దస్తావేజు లేఖర్ల సంఘం జిల్లా అద్యక్షులు పైడి రామప్రసాద్ అన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతికంగా రాష్ట్ర దస్తావేజు సంఘం పిలుపుమేరకు ఈ నెల 30, 31 తేదీలలో పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం తీసు కువస్తున్న కార్డ్ ప్రైమ్ 20 విధానం వలన తలెత్తే సమస్యలు ఇబ్బందులు రాష్ట్రప్రజల దృ పైకి తీసుకువెళ్ళడమే పెన్ డౌన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం దిగిరాక పోతే ఆందోన కార్యక్రమాలు చేపశాతమన్నారు.